# Visit of Minister of State for External Affairs Smt. Meenakashi Lekhi to Norway, Iceland and Malta (August 16-23, 2022)

August 10, 2022

---

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి నార్వే, ఐస్‌లాండ్ మరియు మాల్టా పర్యటన (ఆగస్ట్ 16-23, 2022)

ఆగస్ట్ 10, 2022

విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీమతి మీనాక్షి లేఖి నార్వే (ఆగస్ట్ 16-18), ఐస్‌లాండ్ (ఆగస్ట్ 19-20) మరియు మాల్టా (ఆగస్ట్ 21-23)లో అధికారిక పర్యటన జరపనున్నారు.

ఓస్లోలో తన పర్యటన సందర్భంగా ఎంఓఎస్, నార్వే విదేశీ వ్యవహారాల మంత్రి Ms. అనీకెన్ హ్యూట్‌ఫెల్డ్‌తో సమావేశమవుతారు. అరెండల్‌లో నార్వే వాతావరణ మరియు పర్యావరణ శాఖ మంత్రి శ్రీ ఎస్పెన్ బార్త్ ఈడేతో కలిసి భారత్-నార్వే పర్యావరణానుకూల ఇంధన (గ్రీన్ ఎనర్జీ) సహకారంపై చర్చా కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొంటారు.

రేక్జావిక్‌లో ఎంఓఎస్, ఐస్‌లాండ్ విదేశీ వ్యవహారాల మంత్రి Ms. థోర్డిస్ కోల్బ్రూన్ గిల్ఫాడోటిర్‌తో పాటు సాంస్కృతిక మరియు వ్యాపార వ్యవహారాల మంత్రి Ms. లిల్జా ఆల్ఫ్రెడ్స్‌డోటిర్‌తో చర్చలు జరుపుతారు. పార్లమెంట్ స్పీకర్ శ్రీ బిర్గిర్ అర్మాన్‌సన్‌ను కూడా ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు.

వాలెట్టాలో ఎంఓఎస్, మాల్టా అధ్యక్షుడు డా. జార్జ్ వెల్లాను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు అలాగే విదేశీ & యూరోపియన్ వ్యవహారాలు మరియు వాణిజ్య శాఖ మంత్రి డా. ఇయాన్ బోర్గ్‌తో చర్చలు జరుపుతారు. పర్యాటక శాఖ మంత్రితో పాటు జాతీయ వారసత్వం, కళలు మరియు స్థానిక ప్రభుత్వ శాఖ మంత్రితో కూడా ఆమె భేటీ అవుతారు.

ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొనడంతో పాటు వివిధ వర్గాలకు చెందిన ప్రవాస భారతీయులతో కూడా ఆమె సంభాషిస్తారు అలాగే ఈ మూడు దేశాల్లో 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా సాంస్కృతిక/యోగా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు.

ఎంఓఎస్ పర్యటన ఈ మూడు దేశాలతో ఉన్నత స్థాయి పర్యటనల జోరును మరింత పెంచడమే కాకుండా, ద్వైపాక్షికంగా ఇంకా బహుళపక్ష వేదికల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని అందించనుంది.

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 10, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.